DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, అక్టోబర్ 10, 2025

# పోటీ కాదు ముఖ్యం విజయం సాధించడమే లక్ష్యం!

- ఐక్యతే శక్తి వాజేడు టిఆర్ఎస్ ప్రత్యేకత
- మూడు వందల మంది తో భారీ సమావేశం
- విజయం మనది అవ్వాలి
- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య

7 లో





# దుమ్మెత్తి పోస్తున్నాయి

ములుగు జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఉన్న వెంకటాపురం వాజేడు మండలాల్లో ఇసుక లారీలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో సంచరిస్తున్న ఈ లారీలు గ్రామ గ్రామాల్లో దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇసుక లారీల సంచారం కారణంగా ప్రతి గ్రామంలో ఇల్లు పంట పొలాలు దుమ్ముకొట్టుకుని పోతున్నాయి. ఈ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లో పొలాల్లో రహదారుల పక్కన ఉన్న దుకాణాల్లో ఈ లారీలు దుమ్మెత్తి పోస్తూ ఉండడంతో అనారోగ్య సమస్యల సైతం తలెత్తుతున్నాయి. స్థానిక అధికారులు స్పందించి ఇసుక లారీలు సంచరిస్తున్న ప్రాంతాల్లో దుమ్ము వ్యాప్తి చెందకుండా వాటరింగ్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు

- డిడి9 వార్త, వెంకటాపురం (నూగురు)

- ఇసుక లారీల అరాచకం
- ప్రమాదంలో ప్రజారోగ్యం
- అధికారుల నిర్లక్ష్యం .. పాలకుల మౌనం
- రాజకీయపక్షాల మొక్కుబడి వ్యవహారం

2 లో



## ఘోర రోడ్డు ప్రమాదం

- డీసీఎం వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని ఢీ,
- తండ్రి మృతి-పిల్లలకు తీవ్ర గాయాలు
- విషాదం లో కుటుంబ సభ్యులు

5 లో

## చర్ల నడిబొడ్డులో కొండచిలువ కలకలం



5 లో

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి హెచ్చరిక

3 లో



4 లో

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

- 2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ చిట్యాల తహశీల్దార్, ప్రైవేట్ వ్యక్తి

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ 'డ్రామా' ఆపాలి

- బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



5 లో



# దుమ్మెత్తి పోస్తున్నాయి

- ఇసుక లారీల అరాచకం
- ప్రమాదంలో ప్రజారోగ్యం
- అధికారుల నిర్లక్ష్యం
- పాలకుల మౌనం
- రాజకీయపక్షాల మొక్కుబడి వ్యవహారం

**డిడి9 వార్త, అక్టోబర్ 09చ వెంకటాపురం (నూగురు ):** ములుగు జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఉన్న వెంకటాపురం వాజేడు మండలాల్లో ఇసుక లారీలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నిత్యం వందల సంఖ్యలో సంచరిస్తున్న ఈ లారీలు గ్రామ గ్రామాల్లో దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇసుక లారీల సంచారం కారణంగా ప్రతి గ్రామంలో ఇల్లు పంట పొలాలు దుమ్ముకొట్టుకుని పోతున్నాయి. ఈ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లారీల కారణంగా నిత్యం తలెత్తున ట్రాఫిక్ సమస్యలకు సంబంధించిన పరిష్కారాలు పెద్దగా లేకపోవడంతో జనం నానా అవస్థలు పడుతున్నారు. ఇళ్లల్లో పొలాల్లో రహదారుల పక్కన ఉన్న దుకాణాల్లో ఈ లారీలు దుమ్మెత్తి పోస్తూ ఉండడంతో అనారోగ్య సమస్యల సైతం తలెత్తుతున్నాయి. దుమ్ము కారణంగా వెంకటాపురం వాజేడు మండలాల్లో ప్రజలు అంతర్గతమైన సమస్యలతో ఇప్పటికే బాధపడుతున్నారు. లారీల సంచారం కారణంగా వస్తున్న దుమ్ము వల్లలివర్ శ్వాస సంబంధమైన వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. పెద్ద ఎత్తున దుమ్ము వ్యాప్తి చెందుతున్న అటు అధికారులు గానీ ఇటు ఇసుక మాఫియా గాని రహదాలను తడపడం లాంటి చర్యలను సరిగ్గా తీసుకోవడం లేదు. ప్రాంతాల్లో ప్రజలే తమ దుకాణాల ముందు ఉన్న రహదాలను సొంతంగా తడుపుకుంటున్నారు. వెంకటాపురం మండల కేంద్రంలో ఈ సమస్య చాలా తీవ్రంగానే ఉంది ఇసుక లారీల కారణంగా వెంకటాపురంలో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. రహదారుల పక్కనే ఉన్న దుకాణాల్లోకి హోటల్స్ లోకి బిర్యానీ పాయింట్స్ లోకి తినుబండారాల దుకాణాల్లోకి పెద్ద ఎత్తున దుమ్ము వెళుతుండగా అవే తింటున్న ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన లు వ్యక్తం అవుతున్నాయి. ఈ పరిస్థితి దృష్ట్యా స్థానిక అధికారులు స్పందించి ఇసుక లారీలు సంచరిస్తున్న ప్రాంతాల్లో దుమ్ము వ్యాప్తి చెందకుండా వాటరింగ్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు





# అశ్వాపురంలో ఆకస్మిక తనిఖీలు - సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ

- **ఎన్నికల కోడ్ అమలు పర్యవేక్షణ**

**అశ్వాపురం అక్టోబర్ 9 డిడి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐఏఎస్ గురువారం అశ్వాపురం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులు, హాజరు పుస్తకాలు, ప్రజా సేవల అమలు విధానాలు, సిబ్బంది హాజరు వంటి అంశాలను సమీక్షించారు. పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలందించాలంటూ అధికారులకు సూచనలు చేశారు.తరువాత ఆయన అశ్వాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల 2025 నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఎంతటి వారైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీ మరియు పర్యవేక్షణ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి హెచ్చరిక**

అశ్వాపురం అక్టోబర్ 09 డిడి 9 వార్త ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఎంతటివారైనా సరే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అశ్వాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.

2025లో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడటంలో భాగంగా, అశ్వాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సీఐ అశోక్ రెడ్డి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.

నామినేషన్ కేంద్రం వద్ద, దాని పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నిఘా ఉంచామని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించినా లేదా చట్టాన్ని అతిక్రమించినా ఉపేక్షించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.




## పోలీసు స్టేషన్లో లో బీఆర్ఎస్ నాయకులు

- **భద్రాచలం బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు.**

**భద్రాచలం, అక్టోబరు 9 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని బీఆర్ఎస్ నాయకులను గురువారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఆర్టీసీ టికెట్ల రేట్ల పెంపుపై హైదరాబాద్ బస్ భవన్ ముట్టడి కార్యక్రమంకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు వాపోతున్నారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ నా4యకులు ఆకోజు సునీల్కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కొల్లం జయప్రేమ్కుమార్, అయినాల రామకృష్ణులు ఉన్నారు.

## ఐటీడీఏ పీఓ బి రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు హాస్టల్ విద్యార్థులకు వంట సామాగ్రి పంపిణీ

**భద్రాచలం, అక్టోబర్ 9 (డిడి9 వార్త)**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించే దిశగా, తాజాగా వంట సామాగ్రిని పంపిణీ చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) జి. అశోక్ తెలిపారు.

గురువారం నాడు భద్రాచలం పట్టణంలోని పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 పీఎంహెచ్ హాస్టళ్లలో ఉంటున్న మొత్తం 3,023 మంది విద్యార్థులకు వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి ప్లేటు, గ్లాసు మరియు స్నాక్స్ తినే బౌల్‌ను పంపిణీ చేశారు.

అంతేకాకుండా, పీఎంహెచ్ వసతి గృహాలలో వంటలు త్వరగా, సౌకర్యవంతంగా చేసేందుకు అవసరమైన పెద్ద పరికరాలను కూడా అందజేశారు. ఇందులో భాగంగా, ప్రతి హాస్టల్‌కు ఐరన్ గ్యాస్ స్టవ్తో పాటు 16 కేజీల పప్పును తయారు చేయగలిగే సామర్థ్యం గల ప్రెషర్ కుక్కర్‌ను సంబంధిత పీఎంహెచ్ వార్డెన్లకు అందజేసినట్లు డిప్యూటీ డైరెక్టర్ అశోక్ వివరించారు.

విద్యార్థులకు సమయానుకూలంగా, నాణ్యతతో కూడిన వంట చేసి పెట్టడానికి ఈ సామాగ్రి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటీడీవో భారతీదేవి, వివిధ హాస్టళ్ల వార్డెన్లు మరియు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది వెంకటరమణ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం: వార్డెన్, టీచర్లపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్

**భద్రాచలం, అక్టోబర్ 09 డిడి 9 వార్త**



భద్రాచలం పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేయడంపై పీపుల్స్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దారుణ ఘటనకు కారకులైన హాస్టల్ వార్డెన్, సంబంధిత టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని PDSU భద్రాచలం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మునిగేలా శివ ప్రశాంత్, దండుగుల రామచరణ్ డిమాండ్ చేశారు.

విద్యార్థిని భద్రాచలం గర్ల్స్ హైస్కూల్‌లో ఆత్మహత్యాయత్నం చేస్తుంటే, ఆ సమయంలో సిబ్బంది, టీచర్లు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి విద్యార్థుల్లో నెలకొందని PDSU నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్, టీచర్లు విద్యార్థుల మానసిక పరిస్థితిని, వారు పడుతున్న ఇబ్బందులను గమనించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.

హాస్టల్ వార్డెన్ విద్యార్థిని మానసిక పరిస్థితిని గమనించని కారణంగా ఆమెపై తక్షణమే చర్యలు తీసుకోవాలని PDSU డిమాండ్ చేసింది. విద్యార్థులకు మానసికంగా పడుతున్న బాధలపై అవగాహన కల్పించి, వారి చదువులను ముందుకు కొనసాగించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని వారు పేర్కొన్నారు. ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, వార్డెన్ మరియు క్లాస్ టీచర్లపై చర్యలు తీసుకోవాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

హాస్టల్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల కూడా విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యలను తల్లిదండ్రులకు కూడా చెప్పుకోలేకపోతున్నారని నాయకులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఈ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి, కారణమైన వారిని గుర్తించి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మారం గ్రామంలో వాడబలిజ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం..



**అక్టోబర్ 09. డి డి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

ధర్మారం గ్రామంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది మీటింగ్ కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినప్పటికీ అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్టు దశాబ్దాల కాలం పాటు వాడ బలిజ కులస్తులకు అన్యాయం జరుగుతూనే ఉంది. కావున వాజేడు మండలంలో బీసీ జనరల్ సీటు జడ్పిటిసి రావడంతో అనేక రాజకీయ పార్టీలు బీసీలను దృష్టిలో పెట్టుకొని వాజేడు మండలంలో అత్యధిక జనాభా కలిగి ఉన్నటువంటి వాడబలిజ కులస్తుల కు జడ్పిటిసి టిక్కెట్ ఇచ్చి వాడ బలిజలకు న్యాయం చేయగలరని తెలియజేశారు. గతంలో కూడా 15 సంవత్సరాల క్రితం రెండు పార్టీలు వాడ బలిజల కు టిక్కెట్ ఇస్తే అందులో నుండి ఒక అభ్యర్థి జెడ్పిటి సి అభ్యర్థిగా గెలిపించుకున్న సందర్భాలు చూశారు. అదే కాకుండా ఆ రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ పదవి ఇక్కడున్నటువంటి జడ్పిటిసి ఓటు వేస్తే ఎన్నికయే సందర్భంలో కోటి రూపాయల డబ్బులు ఇచ్చి పదవి ఇస్తా మన్నా మాట మీద నిలబడ్డ జడ్పిటిసి మా వాడబలిజ కులస్తులే కావడం మాకెంతో గర్వకారణంగా ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల ముందైనా ఎన్నికల తర్వాత అయినా వాడబలిజ కులస్తులు మాట నిలబెట్టుకుంటారు. గనుక అనేక రాజకీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ కావచ్చు, టిఆర్ఎస్ పార్టీ కావచ్చు, సిపిఎం సిపిఐ పార్టీలు కావచ్చు, బిజెపి పార్టీ కావచ్చు, బహుజన సమాజ్వాది పార్టీ కావచ్చు, ఇలా ఏ పార్టీ అయినా అత్యధిక జనాభా ఉన్న వాడబలిజ కులస్తులకు టిక్కెట్ ఇస్తున్నట్లయితే గెలిపించే బాధ్యత మా వాడ బలిజలదేనని గ లేనియెడల ఏ పార్టీ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ గానైనా వాడ బలిజ సేవా సంఘం తరపున నామినేషన్ వేయడానికైనా వెనకాడబోమని మా అభ్యర్థిని మేము గెలిపించుకుంటామని తెలియజేశారు. జెడ్పిటిసి కాదు ఎంపీటీసీ స్థానాల్లో కూడా బీసీ జనరల్ వచ్చినా సందర్భంగా ఎక్కడెక్కడ అయితే బీసీ అవకాశం వచ్చిందో అక్కడ అక్కడ మా వాడబలిజ సోదరులను నిలబెట్టాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు అధ్యక్షులకు ఈ వేదిక ద్వారా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య గారు, మండల అధ్యక్షులు గార నాగార్జున రావు, అధికార ప్రతినిధి బోల్లె ఆది నారాయణ ,ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గార తిరుపతి, మాజీ ఉప సర్పంచ్లు బొల్లె బాబు బోల్లె సూర్యం ,లెనిన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి చదివే విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**భద్రాచలం, అక్టోబరు 9 డిడి9 వార్త**

భద్రాచలంలోని ఎస్సీ హాస్టల్లో ఉంటూ పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని గురువారం ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించిన సంఘటన ఇది. ఉదయం హాస్టల్ నుంచి జిల్లాపరిషత్ బాలికల పాఠశాలకు వెళ్లిన బాలిక ఆకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడంతో ఉపాధ్యాయులు సమీపంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించడంతో పాటు బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. చదువుపై ఆసక్తి లేని కారణంగానే బాలిక ఏదో గుర్తు తెలియని పదార్థం తిన్నట్లు వైద్యులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలిక ఆరోగ్యంగానే ఉందని, మానసిక స్థితి సరిగా లేనందున బాలికను తల్లిదండ్రులతో ఇంటికి పంపారు.

# చెరుపల్లి గౌడ గ్రామ కమిటీ ఎన్నిక

**మంగపేట అక్టోబర్ 09(డిడి9 వార్త)**

మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో గౌడకులస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పెద్దమనిషి బొంబోతుల సత్యం గౌడ్ , ఉపాధ్యక్షుడిగా గాజుల పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గంట చిట్టిబాబు గౌడ్, కార్యదర్శిగా బత్తిని నాగేష్ గౌడ్, కోశాధికారులుగా రామగాని నరేందర్ గౌడ్, లగ్గ త్రివిక్రమ్ గౌడ్ , సలహాదారులుగా గాజుల లక్ష్మయ్య గౌడ్, ముక్కెర నర్సయ్య, బూర శ్రీనివాస్, గంధం వెంకటేశ్వర్లు, ఒరగంటి నాగేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# భద్రాచలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు బీఆర్ఎస్ నామినేషన్ల దాఖలు

- **స్థానిక ఎన్నికల తొలిరోజు అభ్యర్థుల హడావుడి.**

**భద్రాచలం, అక్టోబరు 9 (డిడి9 వార్త)**




భద్రాచలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ తొలి రోజునే భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థులు జోరు చూపారు. మొత్తం ఏడు ఎంపీటీసీ స్థానాలకు బీఆర్ఎస్ తరపున అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

మొదటి రోజున 1 నుంచి 4వ వార్డులు, అలాగే 12, 13, 14వ వార్డులకు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులు తమ నామపత్రాలను సమర్పించారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో:

1వ వార్డు నుంచి పంజా సునీల్
2వ వార్డు నుంచి తుమ్మలపల్లి సావిత్రి
3వ వార్డు నుంచి గొల్ల గంగా భవాని
4వ వార్డు నుంచి కావూరి గోపి
12వ వార్డు నుంచి తెల్లం కామేశ్వరి
13వ వార్డు నుంచి ఏనిక శిరీష
14వ వార్డు నుంచి బూరుగు లావణ్య

ఉన్నారు. ఈ నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రబోద్కుమార్, ప్రేమ్కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్, రేపాక పూర్ణ తదితరులు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో భద్రాచలంలో రాజకీయ సందడి మొదలైంది.

# 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ చిట్యాల తహాశీల్దార్, ప్రైవేట్ వ్యక్తి

**నల్గొండ అక్టోబర్ 09 డిడి9 వార్త**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల వలకు తహాశీల్దార్ గుగులోతు కృష్ణ, మరో ప్రైవేట్ వ్యక్తి గట్టు రమేష్ చిక్కారు. వ్యవసాయ భూమికి సంబంధించిన మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేసేందుకు, సర్వే నివేదిక సమర్పణ కోసం ఫిర్యాదుదారుడి నుంచి రూ.2,00,000 లంచం తీసుకుంటుండగా అధికారులు వీరిని రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు.

చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో అవినీతి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రత్న హౌసింగ్ & ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన ఒక వ్యవసాయ భూమి యొక్క మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి, మరో వ్యవసాయ భూమి యొక్క సర్వే నివేదికను చిట్యాల రక్షక భట నిలయ సబ్ ఇన్స్పెక్టర్కు సమర్పించడం కోసం మండల తహాశీల్దార్ గుగులోతు కృష్ణ రూ.2,00,000 లంచం డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు పక్కా ప్రణాళికతో ఉచ్చు పన్నారు. తహాశీల్దార్ కృష్ణ తరపున ప్రైవేట్ వ్యక్తి గట్టు రమేష్ ఈ లంచం మొత్తాన్ని (రూ.2,00,000) స్వీకరిస్తుండగా, ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.



ప్రభుత్వ అధికారిక పని కోసం లంచం తీసుకున్నట్లు ధ్రువీకరించిన ఏసీబీ అధికారులు, లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. తహాశీల్దార్తో పాటు ప్రైవేట్ వ్యక్తిని కూడా అరెస్ట్ చేసిన అధికారులు, వీరిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ 'డ్రామా' ఆపాలి: బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు అక్టోబర్ 9 డిడి 9 వార్త**

ఆరు గ్యారెంటీల తరహాలోనే కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో "డ్రామా" ఆడుతోందని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కేవలం జీవోలు ఇవ్వడం కాకుండా, ఢిల్లీ వేదికగా పోరాటం చేసి పార్లమెంట్‌లో చట్టం చేయించాలని ఆయన సవాల్ విసిరారు.

**చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో కొట్లాడండి**

55 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా అని రేగా కాంతారావు ప్రశ్నించారు. "చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీ వేదికగా కొట్లాట పెట్టండి. బీసీ రిజర్వేషన్ల కోసం కలిసి రావడానికి బీఆర్ఎస్ పార్టీ కూడా సిద్ధంగా ఉందని కేసీఆర్ ఏనాడో ప్రకటించారు" అని ఆయన గుర్తు చేశారు.

**ఎన్నికల కోసమే మాయమాటలు**

గత ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ధి పొందాలని చేసిన కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని కాంతారావు ధ్వజమెత్తారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్ప, 42 శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్ధత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంతు రెడ్డి, తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారు. బీసీల పట్ల తమకు ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు కేవలం తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు.

**పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9 లో చేర్చండి**

రేవంత్ రెడ్డి ఇప్పటికైనా డ్రామాలు ఆపాలని రేగా కాంతారావు డిమాండ్ చేశారు. "మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42 శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడండి. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చండి" అని సవాల్ విసిరారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని, ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని ఆయన కోరారు. "ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుంది. ఢిల్లీని నిలదీస్తుంది" అని రేగా కాంతారావు స్పష్టం చేశారు.




# స్థానిక ఎన్నికల్లో సిపిఐ గెలుపుకు కృషి చేయండి: కమటం వెంకటేశ్వరరావు పిలుపు

**అశ్వాపురం, అక్టోబర్ 09 డిడి9 వార్త**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు పంచాయతీ ఎన్నికలు లో అశ్వాపురం మండలంలోని అన్ని గ్రామాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) విజయం కోసం ప్రతీ కార్యకర్త కంకణ బద్ధులై పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం అశ్వాపురంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు రాబోతున్నాయి. అశ్వాపురం మండలంలోని అన్ని స్థానాలలో సిపిఐకి పటిష్టమైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి," అని ఆయన అన్నారు. సిపిఐ సిద్ధాంతాలను, ప్రజా సమస్యలపై పార్టీ చేస్తున్న పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ సిపిఐ అభ్యర్థులకు విజయం దక్కేలా కృషి చేయాలని, ఇందుకోసం మండల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, సిపిఐ కార్యకర్తలు అందరూ ఐక్యంగా పని చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, మండల సహాయ కార్యదర్శులు వేల్పుల మల్లికార్జున్, మేలాపురం సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, బండ్ల సీతమ్మ, తెల్ల వెంకటరమణ, తురక అచ్చమ్మ, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, దంతాల జగదీష్, దండి నాగేష్, తోట వెంకట నరసయ్య, కమటం వీరన్న, అక్కినపల్లి నాగేంద్రబాబు, కొమ్ము రాజు తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- **డీసీఎం వ్యాన్ ద్వి చక్ర వాహనాన్ని ఢీ,**
- **తండ్రి మృతి - పిల్లలకు తీవ్ర గాయాలు**
- **విషాదం లో కుటుంబ సభ్యులు**

**అశ్వాపురం అక్టోబర్ 09 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మొండికుంట సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం ఒక నిండు కుటుంబాన్ని శోకంలో ముంచింది. వేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న తండ్రి అక్కడికక్కడే మృతి చెందగా, ఆయనతో పాటు ఉన్న పిల్లలకు ఎముకలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లేపల్లి గ్రామస్థుడు అయిన సిహెచ్ రాము తన ద్విచక్ర వాహనంపై పిల్లలతో కలిసి వెళ్తుండగా, మొండికుంట వద్ద ఎదురుగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ భయంకరమైన ప్రమాదంలో రాముకు తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన సమీపంలో ఉన్న స్థానికులు గమనించి వెంటనే స్పందించి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న చర్య

# అడ్డకత్తెరలో పడ్డ పోక చెక్కలు

- **డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**
- **(తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)**

**హైదరాబాద్, అక్టోబర్ 9 (డీడీ9 వార్త):**



బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని, ఇది అడ్డకత్తెరలో పడ్డ పోక చెక్కల పరిస్థితిగా మారిందని గురువారం జాగృతి కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ టీవీవిమర్శించారు. “తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికే కాంగ్రెస్ పార్టీ నానా మాయ మాటలు చెప్పింది. కామారెడ్డి డిక్లరేషన్ల పేరుతో బీసీ బిడ్డల ఓట్లు సేకరించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయింది,” అని శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా ఎద్దేవా చేశారు.

తన రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను ఉపయోగించుకున్న కాంగ్రెస్, ఇప్పుడు వారి హక్కులను తుంగలో తొక్కుతోందని ఆరోపించారు. “2019లోనే EWS రిజర్వేషన్లు 10% చేర్చడంతో మొత్తం రిజర్వేషన్లు 60% దాటాయని అప్పట్లోనే తెలుసు. అయినా, కాంగ్రెస్ చట్టబద్ధతను విస్మరించి బీసీ రిజర్వేషన్లపై తప్పుడు హామీలు ఇచ్చింది. ఇది కేవలం ఓట్ల కోసం వేసిన మోసపూరిత వల మాత్రమే,” అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి మొదటి నుండి బీసీల హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా పోరాటం చేస్తోందని గుర్తు చేశారు. “ఇంద్ర సహాని కేసు, కే.కృష్ణమూర్తి వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసుల్లో స్పష్టమైన తీర్పులు ఉన్నాయి — రిజర్వేషన్లు 50% మించకూడదు, ప్రజాప్రతినిధ్యానికి నష్టం కలిగించకూడదు, ట్రిపుల్ టెస్ట్ సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేయకుండా, డేటా సేకరణ పూర్తికాకుండానే నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఈ గందరగోళం వచ్చింది,” అని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. “మేము చేసాం కానీ కోర్టులు ఆపేశాయని చెప్పడం కాంగ్రెస్ పార్టీ ముందే వేసిన డ్రామా. ఇది ఎన్నికల ముందే ప్రీ ప్లాన్ మోసం. బీసీ సమాజాన్ని ఒకవైపు మోసం చేస్తూనే, మరోవైపు కేసులు వేయించిన దుర్మార్గమైన రేవంత్ కాంగ్రెస్ సర్కార్ ఇది,” అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**జాగృతి తదుపరి చర్యలు**

ఈ అంశంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారితో చర్చించి, బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తామని డాక్టర్ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# చర్ల నడిబొడ్డులో కొండచిలువ కలకలం

**చర్ల, అక్టోబర్ 9(డిడి 9 వార్త)**



చర్ల మండల కేంద్రంలోని సూపర్ బజార్ వీధి లో నివాసముంటున్న గండేపల్లి నాగేశ్వరావు ఇంట్లో భారీ కొండచిలువ కలకలం రేపింది. అది దాదాపు పన్నెండు అడుగులు పొడవు ఉండడంతో అది చూసిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. భారీ కొండచిలువ విషయం తెలిసి చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు ఉలిక్కిపడ్డారు. గతంలో ఎన్నడూ ఇలాంటి కొండచిలువను చూడలేదని వాపోయారు. ఆ కొండచిలువను చూడడానికి భారీ ఎత్తున జనం రోడ్లపైకి రావడం వల్ల కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ సమాచారం అందుకున్న వెంటనే పోలీస్ శాఖ,అటవీ శాఖ అధికారులు ఆ కొండచిలువ ను బయటకు లాగి ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. ఆ తర్వాత చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ ఇది విషపూరితమైన సర్పం కాదు కానీ వాటినుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఈ భారీ సర్పాన్ని అటవీశాఖ అధికారులు సురక్షితంగా అటవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

# కాంగ్రెస్, బీజేపీలు బీసీలను మోసం చేస్తున్నాయి




- **ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..**
- **బీసీ రిజర్వేషన్ల పెంపు పై హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్పందించిన, ఎమ్మెల్యే వేముల..**

**హైదరాబాద్, అక్టోబర్ 9(ఆంధ్రప్రభ):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్‌ల అంశంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి తమ చిత్తశుద్ధి లేని కపట ప్రేమను బయటపెట్టింది.బీసీ రిజర్వే షన్‌ల పెంపు అంశంలో కాంగ్రెస్ తెలివి గా డ్రామా లాడుతోం దని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మేము పెంచాలనుకు న్నాం,కానీ కోర్టు అడ్డుప డింది" అని న్యాయస్థానం పై నెపం వేస్తూ బీసీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఎమ్మెల్యే వేముల ఆరోపించారు.చెల్లదని తెలిసినా, బీసీలను మభ్యపెట్టే ఉద్దేశంతో రిజర్వే షన్ పెంపు జీ.ఓ జారీ చేసింది కూడా కాంగ్రెస్ అని అన్నారు.అనంతరం మళ్లీ పార్టీ అనుచరులతోనే కోర్టులో కేసు వేయించి ఆ నిర్ణయాన్ని అడ్డుకోవా లనే కుట్ర చేసింది కాంగ్రెస్సే ..ఈ ద్వంద్వ నాటకం ఎవరి కోసం? ఎవరిని పిచ్చోళ్ళని చేయడానికి ఈ డ్రామాలు ఆడుతున్నావ్ రేవంత్ రెడ్డి? సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ ఇవ్వాలంటే 10 వ షెడ్యూల్ లో చేర్చి రాజ్యాంగ సవరణ తప్పనిసరి చేయాలన్న వాస్తవం తెలిసి కుడా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో 42 శాతం అంటూ ఎన్నికల సమయంలోబీసీ ఓట్ల కోసం మోసం చేసిందని సూచించారు.నేడు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం అదే పాత బీసీ రిజర్వేషన్ డ్రామా మళ్లీ ప్రారంభించింది.రా జ్యాంగ సవరణ కోసం 22 నెలలుగా ఢిల్లీలో పోరాటం చేయకుండా కాంగ్రెస్, గల్లీలో మాత్రం డ్రామాలు ఆడుతుంది.ఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్‌ల పెంపు కోసం ధర్నా చేసినప్పుడు, కాంగ్రెస్ ఆదినాయకత్వం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షులు మల్లిఖా ర్జున ఖర్గే ఇలా ఏ ఒక్కరూ అక్కడికి రాలేకపోవడం కాంగ్రెస్‌కి బీసీలపై ఉన్న చిత్తశుద్ధి బయటప డింది.బీసీ రిజర్వేషన్ లపై ఉభయ చట్ట సభల్లో తీర్మానం చేసి గవర్నర్‌కి పంపినప్పుడు గవర్నర్ తొక్కిపెట్టడం, గతం లో తీర్మానం చేసి రాష్ట్రపతి కి పంపితే రాష్ట్రపతి కుడా ఆమోదం తెలుపక కపోవడం కూడా కేంద్రంలో ఉన్న బీజేపీ కి బీసీ లపై ఉన్న చిత్తశుద్ధి కి నిదర్శనం అని చెప్పారు.బీసీ ప్రధాని అంటూ గొప్పలు చెప్పుకునే మోడీ కూడా, కాంగ్రెస్‌తో కలిసి బీసీ రిజర్వేషన్‌ల పెంపు కాకుండా చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున మేము స్పష్టంగా చెబుతున్నాం బీసీ రిజర్వేషన్‌ల పెంపు కోసం ఢిల్లీలో కాంగ్రెస్ నిజాయితీగా పోరాటం చేస్తే, మేము కూడా వారితో కలిసి వస్తాము. కానీ ప్రజలను మోసం చేసే కపట రాజకీ యాలకు మేము సహకరించము.ఇకనైన రేవంత్ రెడ్డి బీసీ లను రాజకీయ లబ్ది కోసం వాడుకోకుండా రిజర్వేషన్ ల పెంపు పై చిత్తశుద్ధి తో పని చేయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.




# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- **మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.**

పెద్దపల్లి, అక్టోబర్ 9(డీడీ9 వార్త) : గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ నియోజక వార్డు ఇంచార్జీ దాసరి మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం గురువారం ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు బాకీపై ముద్రించిన కాంగ్రెస్ బాకీ కార్డులను దాసరి మనోహర్ రెడ్డితో కలిసి ఈశ్వర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2 ఏళ్లు కావస్తున్న ఇచ్చిన ఏ ఒక్క హామిని పక్కాగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గంట రాములు యాదవ్, రఘువీర్ సింగ్, మార్కు లక్ష్మణ్, ఉప్పు రాజ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల మాటున గంజాయి సాగు

- **రూ. 16 లక్షల విలువైన గంజాయి పట్టివేత..!**

ఆదిలాబాద్, డీడీ9 వార్త : వ్యవసాయ పంట క్షేత్రంలో గుట్టుచప్పుడుగా గంజాయి సాగు చేస్తున్న పంట క్షేత్రాలపై ఆదిలాబాద్ పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. రూ. 16 లక్షల విలువైన 160 గంజాయి మొక్కలను ఆదిలాబాద్ రూరల్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ రూరల్ మండలం అనోడ గ్రామ శివారులో ఓ రైతు పంట క్షేత్రాల నడుమ ఎవరికి తెలియకుండా గంజాయి సాగు చేస్తున్నట్టు సమాచారం అందిందని తెలిపారు. గురువారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పంట చేనులో సోదాలు నిర్వహించగా మెస్రం భుజంగరావు అనే రైతు కంది పంట క్షేత్రంలో 160 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని, వీటి విలువ మార్కెట్లో రూ.16 లక్షలు ఉంటుందన్నారు. నిందితుడు భుజంగరావును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని, గంజాయి సాగు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ఆపరేషన్లో కీలకంగా వ్యవహరించిన రూరల్ సీఐ కే., ఫణి ధర్, ఎస్సై వి .విష్ణు వర్ధన్, కానిస్టేబుల్ మంగల్ సింగ్, విఠల్ ను డి.ఎస్.పి జీవన్ రెడ్డి అభినందించారు.







# పోటీ కాదు ముఖ్యం విజయం సాధించడమే లక్ష్యం!

- **మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదేబోయిన బుచ్చయ్య**

**వాజేడు, అక్టోబర్ 9 (డీడీ9 వార్త):** పార్టీ విజయమే లక్ష్యం, పదవులు కేవలం బాధ్యతల గుర్తులు మాత్రమే అని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదేబోయిన బుచ్చయ్య అన్నారు. వాజేడు మండలం చీకుపల్లి గ్రామంలో గురువారం ఆయన నివాసంలో నిర్వహించిన కార్యకర్తల సమా వేశంలో బుచ్చయ్య కీలకంగా మాట్లాడారు. "పార్టీలో పోటీ అనే పదాన్ని మరిచిపోండి. ఇక్కడ కార్యకర్తలే నాయకులు ప్రతి ఒక్కరి కృషి పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఎవరికైనా టికెట్ రాకపో యినా బాధపడకుండా అధిష్ఠానం నిర్ణయిం చిన అభ్యర్థిని గెలిపిం చాలి. మన అందరి లక్ష్యం ఒకటే పార్టీ జెండా ఎగురవేయడం" అని ఆయన స్పష్టం చేశారు. బుచ్చయ్య మాట్లాడుతూ, "ప్రతి గ్రామంలోనూ మన పార్టీ కార్యక ర్తలు ప్రజల్లో గాఢమైన విశ్వాసం ఏర్పరచుకున్నారు. వారు చేసిన కష్టమే పార్టీ పునాదిగా నిలిచింది. టీఆర్ఎస్ నాయకత్వం ఎల్లప్పుడూ కార్యకర్తల కృషిని గుర్తిస్తుంది. అందుకే, మనం వ్యక్తిగత ఆశలు పక్కన బెట్టి సమిష్టిగా గెలుపు కోసం కృషి చేయాలి" అన్నారు. జెడ్పిటిసి స్థానానికి ఐదుగురు నాయకులు అభ్యర్థిత్వం చూపుతున్నా, పార్టీ నిర్ణయం ఏదైనా అందరూ అంగీకరించాలన్నారు. "అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే తుది. అది మనందరి నిర్ణయం. వ్యక్తిగత అభిరుచులు పార్టీ ప్రయోజనాల ముందు చిన్నవే. పార్టీ గెలవడం అంటే మనందరి గెలుపు" అని ఆయన వివరించారు.

## ఐక్యతే శక్తి వాజేడు టీఆర్ఎస్ ప్రత్యేకత

"వాజేడు మండలంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న ఐక్యత రాష్ట్రవ్యాప్తంగా ఒక ఆదర్శం. ఇక్కడ ఎవరి మధ్యా విభేదాలు లేవు. ప్రతి గ్రామంలోనూ ఒకే స్ఫూర్తితో పార్టీ కోసం కష్టపడుతున్నారు. ఈ ఐక్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని బుచ్చయ్య అన్నారు. అదే సమయంలో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు ఎటువంటి అంతర్గత పోటీ లేదని ఆయన తెలిపారు. "పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ అందరూ కలిసి పనిచేస్తే విజయం ఖాయం. వ్యక్తిగత అభిప్రాయాలు పక్కనబెట్టి అధిష్టానం ఎంపిక చేసిన అభ్యర్థికి పూర్తి మద్దతు ఇవ్వాలి" అన్నారు.

## "విజయం మనది అవ్వాలి"

మనం ఒక్కటిగా ఉంటే ఎవరూ మన ముందు నిలబడలేరు. ప్రతీ ఓటరిని చేరుకోవాలి, మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతి ఇంటికి పార్టీ స్ఫూర్తి చేరేట్టుగా కృషి చేయాలి. మనం గెలవాలి అంటే మనలోని విభేదాలను పక్కనబెట్టి ఒక్క తలంపుతో ముందుకు సాగాలి" అని బుచ్చయ్య పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాదమే తమకు నిజమైన బలం అని ఆయన తెలిపారు. "ఇది కేవలం ఓ ఎన్నిక కాదు, మన పార్టీ భావజాలాన్ని నిలబెట్టే పరీక్ష. కాబట్టి ప్రతీ కార్యకర్త ఒక నాయకుడిగా వ్యవహరించాలి. ఎవరు టికెట్ పొందకపోయినా పార్టీ జెండా ఎగరడం కోసం కృషి చేయాలి" అన్నారు.

## మూడు వందల మంది తో భారీ సమావేశం

సుమారు మూడు వందల మంది కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.

కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెనుమళ్ల రామకృష్ణ రెడ్డి, మండల కార్యదర్శి సోమిడి నర్సింహరావు, సీనియర్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు, ముడిగ తిరుపతి, మాజీ ఎంపీపీ గొంది స్వరూప, పూనెం నాగచంద్ర, పూనెం లలిత, లోడిగ సరోజిని, నల్లబోయిన పార్వతి, సర్వేశ్వరరావు, శ్యామల దమయంతి, ఇర్ప దీప్తి, గొడ్డే కృష్ణకుమారి, గారపు అనిల్, పాయం జానకి రామ్, శేషు, గుడివాడ చంద్రశేఖర్, కొత్తగట్ల సాంబ, అల్లి సూరిబాబు, పూసం నరేష్, టింగ బుచ్చయ్య, ముడిగ తిరుపతి, గొంది రమణారావు, తెల్లం బొల్లేశ్వర్రావు, తంగెలపల్లి రామకృష్ణ, అట్టం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



